“అల్ హసన్ మరియు అల్ హుసేన్ (రదియల్లాహు అన్హుమా) ఇద్దరూ స్వర్గములో యువకుల నాయకులు”

అబూ సయీద్ అల్ ఖుద్రీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు
అలైహి వసల్లం ఇలా పలికినారు: “అల్ హసన్ మరియు అల్ హుసేన్ (రదియల్లాహు అన్హుమా)
ఇద్దరూ స్వర్గములో యువకుల నాయకులు”. [ప్రామాణికమైన హదీథు] [అత్తిర్మిదీ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీథులో అలీ బిన్ అబీ తాలిబ్ మరియు తన కుమార్తె ఫాతిమా (రదియల్లాహు అన్హుమ్)ల సంతానమైన అల్ హసన్ మరియు అల్ హుసేన్ (రదియల్లాహు అన్హుమా)లు, ఎవరైతే ఈ ప్రపంచములో యవ్వనంలో చనిపోయి అల్లాహ్ అనుగ్రహముతో స్వర్గములో ప్రవేశిస్తారో వారందరికీ నాయకులుగా ఉంటారు అని అన్నారు. లేక దీని అర్థము వారిద్దరూ స్వర్గములో యువకులందరికీ నాయకులుగా ఉంటారు అని కూడా కావచ్చు; అయితే ప్రవక్తలు, సందేశహరులు మరియు ఖులఫా అర్’రాషిదీన్ లకు తప్ప.

http://sunnah.global/hadeeth/te/show/11169